
సాక్షి కృష్ణాజిల్లా

ఆదివారం । 5 । మార్చి । 2023



రూ.వెయ్యి కోట్లతో అభివృద్ధి పనులు

గుడివాడలో రూ.వెయ్యి కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని ఎమ్మెల్యే కొడాలి నాని తెలిపారు. టిడ్కో ఇళ్ల పనులను ఆయన శనివారం కృష్ణా జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషాతో కలిసి పరిశీలించారు. ▸8లో



తిరునాళ్లకు పటిష్ట బందోబస్తు

పెనుగంచిప్రోలు: తిరుపతమ్మ చిన్న తిరునాళ్లకు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తామని డీసీపీ మేరీ ప్రశాంతి తెలిపారు. పెనుగంచిప్రోలు, అనిగండ్లపాడు గ్రామాల్లో ఆమె శనివారం పర్యటించారు.

నేడు సూర్యోపాసన సేవ

ఇంద్రకీలాద్రి: సర్వ మానవాళి సంపూర్ణ ఆరోగ్యాన్ని కాంక్షిస్తూ ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలో ఆదివారం ఉదయం 9 గంటలకు సూర్యోపాసన సేవ జరుగుతుంది. ఈ ఆర్జిత సేవలో భక్తులు పాల్గొనవచ్చు.



న్యూస్‌రీల్

ఏప్రిల్ 2న జీతే రన్



గాంధీనగర్(విజయవాడసెంట్రల్): విశ్వశాంతిని కాంక్షిస్తూ జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏప్రిల్ రెండో తేదీన జీతే రన్ (అహింస మారథాన్) నిర్వహిస్తామని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు తెలిపారు. ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న అహింస మారథాన్ వాల్ పోస్టర్‌ను శనివారం తన క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ విశ్వశాంతిని కోరుతూ ప్రపంచ వ్యాప్తంగా పలు సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. ఆర్గనైజేషన్ విజయవాడ చాప్టర్ చీఫ్ సెక్రటరీ మనీష్ దోషి మాట్లాడుతూ.. అహింస రన్‌లో పాల్గొనదలచిన ఔత్సాహికులు పేర్లను నమోదు చేసుకోవాని సూచించారు. మరిన్ని వివరాలకు 94402 80906 సెల్ నంబరులో సంప్రదించాలని కోరారు. జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ చైర్మన్ అశోక్ గోలీపా, మహిళా విభాగం చైర్మన్ తృప్తి జైన్, చీఫ్ సెక్రటరీ సంగీత నీనావర్త్, మీడియా కో ఆర్డినేటర్ ప్రవీణ్ రంత, జైన్ సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

తిరుపతమ్మ హుండీ ఆదాయం రూ.1.13 కోట్లు

పెనుగంచిప్రోలు(జగ్గయ్యపేట): గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీతిరుపతమ్మవారి ఆలయానికి హుండీ కానుకల ద్వారా నగదు రూపంలో సుమారు రూ.1.13 కోట్ల ఆదాయం వచ్చిందని ఆలయ ఈఓ జి.వి.డి.ఎన్.లీలాకుమార్ తెలిపారు. హుండీల్లో భక్తులు సమర్పించిన కానుకలను ఆలయ ఆవరణలో శనివారం లెక్కించారు. రూ.1,12,92,200 నగదు, విదేశీ నగదు 248 డాలర్లు, 87 గ్రాముల బంగారం, 900 గ్రాముల వెండి వచ్చిందని ఈఓ తెలిపారు. 95 రోజులకు గాను ఈ ఆదాయం సమకూరిందని పేర్కొన్నారు. కానుకల లెక్కింపులో ఆలయ చైర్మన్ ఇంజం చెన్నకేశవరావు, దేవదాయ శాఖ నందిగామ డివిజన్ తనిఖీదారు కె.అనురాధ పాల్గొన్నారు.

98.66 శాతం మందికి పింఛన్ కానుక



చిలకలపూడి: వైఎస్సార్ పింఛను కానుక లబ్ధిదారులకు నాలుగో రోజైన శనివారం కూడా పింఛన్లు పంపిణీచేశారు. జిల్లాలో 2,34,291 మందికి ఇప్పటి వరకు నగదు అందజేశారు. మరో 3,181 మందికి అందజేయాల్సి ఉంది. ఇప్పటి వరకు 98.66 శాతం మంది లబ్ధిదారులకు పింఛన్లు అందాయి. పెడన పట్టణం, పెదపారుపూడి, ఘంటసాల మండలాలు పింఛన్ల పంపిణీలో జిల్లా వ్యాప్తంగా మొదటి మూడుస్థానాల్లో నిలిచాయి. బందరుకు చెందిన కొమిరి ఆంజనేయులు విజయవాడ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వలంటీర్ శ్రీరంజని శనివారం ఆస్పత్రికి వెళ్లి పింఛన్ అందజేశారు.

నెమలి ఆలయానికి రూ.8.29 లక్షల ఆదాయం

గంపలగూడెం(తిరువూరు): మండలంలోని నెమలి గ్రామంలో వేంచేసిన శ్రీవేణుగోపాల స్వామి దేవస్థానంలో హుండీ కానుకలను శనివారం లెక్కించారు. జనవరి నుంచి ఇప్పటి వరకు రూ.8,29,274 ఆదాయం వచ్చిందని ఆలయ సహాయ కమిషనర్ డి.శ్రీరామవరప్రసాదరావు తెలిపారు. కానుకల లెక్కింపు కార్యక్రమంలో ఆలయ పాలకవర్గ చైర్మన్ కావూరి శశిరేఖ, ధర్మకర్తల మండలి సభ్యులు నూకల నాగలక్ష్మణరావు, తోటకూర వీరప్రసాద్, కుంభగిరి వెంకటకృష్ణ, తిరువూరు గ్రూపు దేవాలయాల మేనేజరు జున్ను వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌కు తుది మెరుగులు

- రూ.1,373 కోట్లతో వీఎంసీ బడ్జెట్
- రెవెన్యూ ఆదాయం రూ.859 కోట్లు
- క్యాపిటల్ ఆదాయం రూ.444.43 కోట్లు
- రెవెన్యూ ఖర్చు రూ.697.76 కోట్లు
- 9న బడ్జెట్ సమావేశం నిర్వహణకు కసరత్తు



విజయవాడ నగరపాలక సంస్థ కార్యాలయం

పటమట(విజయవాడతూర్పు): విజయవాడ నగరాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు పాలకులు ప్రణాళిక రచించారు. నగరపాలక సంస్థ పరిధిలోని 64 డివిజన్లలో అభివృద్ధి, సంక్షేమమే అజెండాగా రూ.1,373.26 కోట్లతో 2023–24 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌ను అధికారులు రూపొందించారు. ఫిబ్రవరి 28వ మేయర్ రాయన భాగ్యలక్ష్మి అధ్వర్యంలో వీఎంసీలో 2023–24 వార్షిక బడ్జెట్‌పై స్థాయీ సంఘ సభ్యులతో సమీక్షించి ఆమోదించారు. ఈ నెల తొమ్మిదో తేదీన మునిసిపల్ కౌన్సిల్‌లో బడ్జెట్ సమావేశం నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

బడ్జెట్‌లో ముఖ్యాంశాలు ఇవీ..

విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ (వీఎంసీ)కు 2023–24 ఆర్థిక సంవత్సరంలో రూ.1,373.26 కోట్ల ఆదాయం సమకూరుతుందని బడ్జెట్ అంచనాలు రూపొందించారు. రెవెన్యూ ఆదాయం రూ.859.12 కోట్లు, క్యాపిటల్ ఆదాయం రూ.444.43 కోట్లు, డిపాజిట్లు అడ్వాన్సుల రూపంలో రూ.69.71 కోట్ల ఆదాయం సమకూరుతుందని అంచనా వేస్తున్నారు. మొత్తం రెవెన్యూ ఆదాయం రూ.859.12 కోట్లు. అందులో పన్నుల రూపేణా రూ.303 కోట్లు, అసైన్డ్ రెవెన్యూ రూ.44.32 కోట్లు వస్తుందని భావిస్తున్నారు. పట్టణ ప్రణాళిక, ఇతర ఆదాయాల్లో రూ.63.12 కోట్లు, లైసెన్స్ ఫీజులు, అడ్మినిస్ట్రేటివ్ చార్జీల రూపంలో రూ.22.62 కోట్లు, వీఎంసీ ఆస్తుల అద్దెల ద్వారా రూ.12.07 కోట్లు, మార్కెటింగ్, రెమ్యునరేటివ్‌తో రూ.40.37 కోట్లు, తాగునీటి పన్ను, యూజీడీ చార్జీల ద్వారా రూ.66.22 కోట్లు, ఇతర మార్గాల్లో రూ.308.40 కోట్ల ఆదాయం సమకూరుతుందని అంచనా వేశారు. క్యాపిటల్ ఆదాయం రూ.444.43 కోట్లతో అంచనాలు రూపొందించగా, అందులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన సమస్యల పరిష్కారానికి రూ.52.16 కోట్లు జీజీఎంపీ గ్రాంట్ నుంచి వస్తుందని అధికారులు పొందుపరిచారు. ఎయిర్‌పోర్టు కారిడార్ నిర్మాణానికి గత ఏడాది రూ.10.57 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రాగా ఈ ఏడాది మరో రూ.9 కోట్లు రావొచ్చని అంచనాలు రూపొందించారు.

డిస్ట్రిక్‌మినరల్ ఫౌండేషన్ నుంచి రూ.6.10 కోట్లు, రిటైనింగ్ వాల్ బ్యూటిఫికేషన్‌కు రూ.6.23 కోట్ల నిధులు ప్రభుత్వం నుంచి సమకూరనున్నాయి. జగనన్న కాలనీల్లో మౌలిక వసతులకు ఏపీఎస్‌హెచ్‌సీఎల్ నుంచి గత ఏడాది రూ.6.65 కోట్లు రాగా ఈ ఏడాది రూ.20 కోట్లు సమకూరుతాయని అధికారులు బడ్జెట్ అంచనాల్లో పొందుపరిచారు.

మరి కొన్ని ప్రధానాంశాలు

- ఖాళీస్థలాల పన్నులపై గత ఏడాది రూ.16 కోట్లు వస్తాయని అంచనాలు రూపొందించగా రూ.22 కోట్ల మేర ఆదాయం వచ్చింది. ఈ ఏడాది రూ.24 కోట్లు వచ్చే అవకాశం ఉందని బడ్జెట్‌లో పొందుపరిచారు.
- జనరల్ పన్నుల్లో గత ఏడాది రూ.164.65 కోట్లు కాగా ఈ ఏడాది పన్నులు వసూళ్లు మరింత సమర్ధవంతంగా నిర్వహిస్తున్నందున రూ.197.59 కోట్లు వస్తాయని అంచనాలు వేశారు.
- భవన నిర్మాణాలతో లైసెన్స్ ఫీజులు, ఇతర అధనపు ఫీజుల్లో 2022–23 ఏడాదికి రూ.36.78 కోట్లు రాగా ఈ ఏడాది రూ.50.39 కోట్లు వస్తాయని అంచనాలు రూపొందించారు.
- షాపింగ్ కాంప్లెక్స్‌లు, భవనాలు, క్యాంటీన్ల అద్దెల నుంచి గత ఏడాది వార్షిక బడ్జెట్‌లో రూ.24 కోట్లు ఆదాయం సమకూరగా ఈ ఏడాది రూ.27 కోట్లు రావచ్చని అధికారులు అంచనాలు రూపొందించారు.
- వీధి దీపాల నిర్వహణకు గత ఏడాది రూ.7.5 కోట్లు ఖర్చు చేస్తే ఈ ఏడాది రూ.10 కోట్లు ఖర్చు చేయటానికి బడ్జెట్‌లో అంచనాలు చేశారు.
- బ్రిడ్జిలు, సబ్‌వేలు, ఫ్లై ఓవర్ల నిర్వహణకు 2022–23 ఏడాదికి రూ.50 లక్షలు మాత్రమే వెచ్చించగా ఈ ఏడాది రూ.2.16 కోట్లు ఖర్చు చేసేందుకు బడ్జెట్‌లో అంచనాలు రూపొందించారు.

ఖర్చులు ఇలా..

2023–24 ఆర్థిక సంవత్సరంలో రెవెన్యూ ఖర్చు రూ.697.76 కోట్లుగా అంచనా వేశారు. క్యాపిటల్ ఖర్చు రూ.634.31 కోట్లు, లోన్ రీపేమెంట్లకు రూ.18.12 కోట్లు, డిపాజిట్లు, అడ్వాన్స్‌ల రూపంలో రూ.69.71 కోట్లు ఖర్చు చేయడానికి అంచనాలు రూపొందించారు.

నేడు సైకిల్ ర్యాలీలు

- వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహణ
- మహిళల మానసిక ఆరోగ్యమే లక్ష్యం



డీఎంహెచ్‌ఓ డాక్టర్ సుహాసిని

లబ్బీపేట(విజయవాడ తూర్పు): మహిళల మానసిక ఆరోగ్యంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా దృష్టి సారించాయి. ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయుష్మాన్ భారత్ కార్యక్రమాల్లో భాగంగా మహిళల మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించాయి. అందులో భాగంగా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మహిళల మానసిక ఆరోగ్యం నినాదంతో ఆదివారం సైకిల్ ర్యాలీలు నిర్వహించనున్నారు. ఎన్టీఆర్, కృష్ణా జిలాల్లోని ప్రతి పట్టణ, గ్రామీణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఈ సైకిల్ ర్యాలీలు జరుగుతాయి. విజయవాడలో పాత ప్రభుత్వాస్పత్రి నుంచి రైల్వే స్టేషన్ జంక్షన్ వరకూ సైకిల్ ర్యాలీ కొనసాగుతుంది. ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల ఒకటో తేదీ నుంచి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఎన్టీఆర్ డీఎంహెచ్‌ఓ డాక్టర్ మాచర్ల సుహాసిని తెలిపారు. అందులో భాగంగా ఆదివారం సైకిల్ ర్యాలీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

మాదక ద్రవ్యాల కట్టడి లక్ష్యం కావాలి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణసారిక



సదస్సులో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణసారిక

చిలకలపూడి(మచిలీపట్నం): మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణసారిక సూచించారు. మాదక ద్రవ్యాల కట్టడి ప్రతిఒక్కరి లక్ష్యం కావాలన్నారు. జిల్లా పరిషత్ కన్వెన్షన్‌హాలులో జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కృష్ణాజిల్లా పరిపాలనా యంత్రాంగం సంయుక్త ఆధ్వర్యంలో మాదకద్రవ్య బాధితులకు న్యాయసేవలు, మాదకద్రవ్య ముప్పు నివారణ, పిల్లల రక్షణ కోసం స్నేహపూర్వక న్యాయసేవలపై నూతన తరహా న్యాయసేవా శిబిరాన్ని శనివారం నిర్వహించారు. తొలుత ఈ కార్యక్రమాన్ని ప్రధాన న్యాయమూర్తి అరుణసారిక జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పలు పథకాలను వివరించేందుకు ఇటువంటి న్యాయసేవల శిబిరాలు దోహదపడతాయన్నారు. ప్రభుత్వ పథకాలపై అవగాహన, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలు, బాల్యవివాహాల కట్టడికి తీసుకోవాల్సిన చర్యలను తెలపడం ఈ శిబిరం ముఖ్య ఉద్దేశమన్నారు. మొదటి అదనపు న్యాయమూర్తి చెన్నంశెట్టి రాజు మాట్లాడుతూ.. మత్తు పదార్థాలను ఉక్కుపాదంతో నివారించకుంటే యువత చెడు మార్గంలోకి పయనిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కృష్ణా డీఆర్వో ఎం.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఇప్పటి వరకు శిశుగృహాల ద్వారా జిల్లాలో 270 మందికి ఆశ్రయం కల్పించామన్నారు. జిల్లాలో 54 బాల్యవివాహాలను అడ్డుకున్నామని పేర్కొన్నారు. కోవిడ్ కారణంగా తల్లిదండ్రులను కోల్పోయి అనాథలైన పిల్లలకు ప్రభుత్వం ద్వారా రూ.10 లక్షల ఆర్థిక సాయం అందజేసి వారికి విద్యాసహాయం కూడా చేస్తున్నామన్నారు. పలు పాఠశాలల విద్యార్థులు నృత్యప్రదర్శన చేయటంతో పాటు మత్తుపదార్థాల వినియోగం వల్ల కలిగే నష్టం, బాలికలపై లైంగిక దాడులు జరిగే విధానంపై నాటిక ప్రదర్శించారు. అనంతరం న్యాయమూర్తి వివిధ శాఖల ద్వారా ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. అనంతరం వికలాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగ విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు, టచ్‌ఫోన్లను అందజేశారు. పదో అదనపు జిల్లా న్యాయమూర్తి ఎ.నరసింహమూర్తి, దిశా డీఎస్పీ జి.రాజీవ్‌కుమార్, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చీలి మురళయ్య, సాంఘిక సంక్షేమశాఖ డీడీ కె.సరస్వతి, డీఎంహెచ్‌ఓ డాక్టర్ గీతాబాయి, ఐసీడీఎస్ పీడీ ఎస్.సువర్ణ, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ.శ్రీనివాసరావు, తహసీల్దార్ డి.సునీల్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

డైట్‌లో ఆకస్మిక తనిఖీలు

గుడ్లవల్లేరు(గుడివాడ): మండలంలోని అంగలూరు జిల్లా ఉపాధ్యాయ శిక్షణ సంస్థ (డైట్)ను ఏపీ సమగ్ర శిక్ష రాష్ట్ర విద్య పర్యవేక్షకురాలు కల్పన శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. డైట్‌లోని అన్ని విభాగాల్లో పర్యటించి జరుగుతున్న వివిధ వినూత్న కార్యక్రమాలను పరిశీలించి అధ్యాపకులకు కితాబిచ్చారు. లైబ్రరీలో వివిధ రకాల పుస్తకాలను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. టీవీ ప్రాజెక్టర్ ద్వారా ఛాత్రోపాధ్యాయుల్లో సాంకేతిక విద్యా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునే విధానాలను ఆమె పరిశీలించారు. సమగ్ర శిక్ష రాష్ట్ర మానటరింగ్ సెల్ సభ్యురాలు మాధవీలత, జిల్లా విద్యా పర్యవేక్షకుడు బట్టు సురేష్‌కుమార్, ప్రిన్సిపాల్ కె.లక్ష్మీనారాయణ, పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న కల్పన

వైభవంగా మహా రుద్రయాగం





యాగాన్ని నిర్వహిస్తున్న ఆలయ అర్చకులు (ఇన్‌సెట్‌లో) ప్రత్యేక పూజలు అందుకున్న దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల ఉత్సవ మూర్తులు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ):లోక కళ్యాణార్థం ఇంద్రకీలాద్రిపై దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానంలో నిర్వహిస్తున్న శత చండీ సహిత మహా రుద్రయాగం మూడో రోజుకు చేరుకుంది. శనివారం మూడో రోజున ఉదయం రుద్రహవనం, చండీ హోమం, మూల మంత్ర హవనం, నిత్యార్చనలు నిర్వహించారు. ఆలయ వైదిక కమిటీ సభ్యులు రంగావజ్ఝల శ్రీనివాసశాస్త్రి పర్యవేక్షణలో రుత్వికులు చండీహోమాన్ని శాస్త్రోక్తంగా జరిపించారు. అనంతరం మల్లేశ్వర స్వామి వారికి పంచామృత అభిషేకాలు చేశారు. యాగశాలలో దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాగాన్ని వీక్షించేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు. భక్తులు యాగాన్ని వీక్షించేలా దేవస్థానం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. పాలక మండలి సభ్యులు కట్టా సత్తెయ్య, బచ్చు మాధవీకృష్ణ, మారం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మువ్వల సవ్వడితో మురిసిన కూచిపూడి



జగదానందకారక అంశాన్ని నర్తిస్తున్న కళాకారులు

మొవ్వ(పామర్రు): నాట్య క్షేత్రం కూచిపూడి కళాకారుల మువ్వల సడితో పులకిస్తోంది. శ్రీ గంగ, బాల త్రిపుర సుందరీ సమేత శ్రీరామలింగేశ్వర స్వామి వార్ల కల్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ సిద్ధేంద్రయోగి కూచిపూడి నాట్య కళావేదికపై నృత్య ప్రదర్శనలు శనివారం కూడా కొనసాగాయి. మొవ్వ కోర్టు జడ్జి రాజన్ ఉదయ్‌ప్రకాష్, కళారత్న వేదాంతం రామ లింగశాస్త్రి, కావూరి పూర్ణచంద్ర శర్మ, జ్యోస్యుల మోహనరావు, వై.వి.ఫణికుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి మూడో రోజు కార్యక్రమాలను ప్రారంభించారు. తొలుత విశాఖపట్నానికి చెందిన చెందిన నాట్యాచార్య పసుమర్తి వెంకట రమణ ప్రశిష్యబృంద సభ్యులు సుజన, ఆనంద్, సాయిరమ్య, దళపతి, రవళి, కీర్తి, మేఘన, శ్రీనిఖిత, జ్యోతిక, జయని, రమ్య, వాసుదేవ, కె.లక్ష్మి, ఆర్.స్నేహ, పి.దాక్షాయిని, వై.స్వాతి గణేషకౌత్వం, అదివో అల్లదివో అనే అన్నమాచార్య కీర్తన, జతీస్వరం, మహాగణపతిం, జగదానందకారక వంటి అంశాలకు చక్కని హావభావాలతో లయకు అనుగుణంగా నర్తించారు. ఆయా అంశాలకు తమ నృత్యంతో ప్రాణంపోశారు. విశాఖపట్నానికి చెందిన కళారాధన నాట్యాచార్య తాళ్లపాక సందీప్ శిష్యబృంద సభ్యులు అక్షయ తరంగణి, రాధ, నివేదిత, మౌనిషా రుక్మిణీ ప్రవేశ దరువు, బ్రహ్మాంజలి, కృష్ణ శబ్దం, ఒకపరి ఒకపరి అనే అంశాలకు నృత్యంచేసి ప్రేక్షకుల కరతాళధ్వనులు అందుకున్నారు. కూచిపూడి కళాక్షేత్రం ఇండియా, యూఎస్‌ఏ సంయుక్త ఆధ్వర్యంలో డాక్టర్ కృష్ణ భాగవతుల, హర్షిత, సౌమ్య, ఐలూరు సోమేశ్వర ప్రసాద్, బాల శార్వాణి, శ్రీ వైష్ణవి గంగావతరణం, నవదుర్గ చాలీసా, సుందరాకాండ అంశాలకు తమదైన శైలిలో నర్తించి ప్రేక్షకుల మది దోచారు. కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కార గ్రహీత పసుమర్తి రత్తయ్యశర్మ శిష్యురాలు, బిస్మిల్లాఖాన్ యువపురస్కార గ్రహీత శ్రీలక్ష్మి (కేరళ) బృందం ప్రదర్శించిన ఉషాపరిణయం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. లక్ష్మిగా ఐశ్వర్య, ఉషగా సౌపర్ణిక, శివుడిగా విద్య, పార్వతిగా ఐశ్వర్యా రామనాథ్, బాణాసురిడిగా మీనాక్షి ఐశ్వర్య, చిత్రలేఖగా కార్తీక మాధవి, అనిరుద్ధుడిగా కావ్య నర్తించి యక్షగానాన్ని రక్తి కట్టించారు. నాట్యాచార్యులు, కళాకారులను రామలింగేశ్వర స్వామి ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు సత్కరించారు.

సమాజానికి మహిళలే వెన్నెముక

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు



ఎగ్జిబిషన్‌లో మహిళలతో కలెక్టర్ ఢిల్లీరావు

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): సమాజానికి మహిళలే వెన్నెముకని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు అన్నారు. స్థానిక మధుచౌక్‌లోని మొగల్ ఎగ్జిబిషన్ హాలులో జనశిక్షణ సంస్థాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా ఉత్సవ్ –2023ను శనివారం సాయంత్రం ఆయన ప్రారంభించారు. అనంతరం మహిళలు తయారు చేసిన వివిధ వస్తువులను పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ.. వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణ తీసుకున్న మహిళలు తమ సృజనాత్మక శక్తిని జోడించి వస్తువులు, అలంకరణ సామగ్రి తయారు చేసి విక్రయిస్తే మంచి డిమాండ్ ఉంటుందన్నారు. వృత్తి విద్యా కోర్సులు నేర్చుకున్న వారు ప్రభుత్వ సహకారంతో చిన్నస్థాయి పరిశ్రమలను స్థాపించొచ్చని సూచించారు. మహిళలు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. మహిళలు తయారు చేసిన వస్తువులను పొరుగు రాష్ట్రాల్లో విక్రయించేందుకు జిల్లా యంత్రాంగం సహకరిస్తుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో జిల్లాలో డ్వాక్రా బజార్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని ఢిల్లీరావు ప్రకటించారు. మహిళలు తయారు చేసిన వస్తువులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించడానికి ఏటా మార్చి నెలలో మహిళా ఉత్సవ్‌ను నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. మహిళ, శిశు సంక్షేమ శాఖ జిల్లా ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉమాదేవి మాట్లాడుతూ.. వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ మహిళలు అభివృద్ధి చెందాలని సూచించారు. వీఎంసీ యూసీడీ విభాగం ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.శకుంతల మాట్లాడుతూ.. మహిళలు స్వయం ఉపాధి కోర్సులు నేర్చుకోవడం వల్ల వారు ఉపాధి పొందడమే కాకుండా పరిశ్రమల స్థాపన ద్వారా మరికొంత మందికి ఉపాధి కల్పించొచ్చని సూచించారు. జనశిక్షణ సంస్థాన్ చైర్‌పర్సన్ విద్యా కన్న మాట్లాడుతూ.. మహిళల్లో ఆత్మ విశ్వాసంతో పాటు వృత్తి నైపుణ్యాలు పెంచి స్వయం ఉపాధి చేపట్టేలా తీర్చిదిద్దేందుకే ఈ మహిళా ఉత్సవ్ నిర్వహిస్తున్నా మని పేర్కొన్నారు. జనశిక్షణ సంస్థాన్ డైరెక్టర్ ఎ.పూర్ణిమ మాట్లాడుతూ ఈ నెల 12 తేదీ వరకు రోజూ మధ్యాహ్నం రెండు నుంచి రాత్రి తొమ్మిది గంటలకు ఈ ప్రదర్శన ఉంటుందన్నారు. మహిళలు తయారు చేసిన వస్తువులనే ప్రదర్శనలో ఉంచి విక్రయిస్తామని స్పష్టంచేశారు.

క్లుప్తంగా

గజావాహనాధీశా... పాహిమాం...



మంగళగిరి: పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ, భూదేవి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శ్రీవారు శనివారం ఉదయం హంస వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి గజవాహనంపై శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీవారు గ్రామోత్సవంలో భక్తులకు దర్శనమివ్వగా అశేషసంఖ్యలో హాజరైన భక్తులు స్వామి వారిని దర్శించుకుని ముగ్ధులయ్యారు. ఉత్సవాలను ఆలయ ఈవో ఎ.రామకోటిరెడ్డి పర్యవేక్షించగా హంసవాహన సేవ కైంకర్యపరులుగా వేదాంత గోపాల సత్యవతి, వేణు గోపాల వాసుదేవ భట్టర్‌లు, గజ వాహన సేవ కైంకర్యపరులుగా పాతమంగళగిరి శ్రీ పద్మశాలీయ సంఘం వారు వ్యవహరించారు.

రూ.వెయ్యి కోట్లతో అభివృద్ధి పనులు

ఎమ్మెల్యే కొడాలి నాని



కలెక్టర్ రంజిత్‌బాషాతో కలిసి టిడ్కో ఇళ్ల సముదాయాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కొడాలి నాని

గుడివాడటౌన్ : పట్టణంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) తెలిపారు. టిడ్కో ఇళ్ల పనులు శనివారం ఆయన కలెక్టర్ రంజిత్‌బాషాతో కలిసి పరిశీలించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడారు. గుడివాడలో రూ.వెయ్యి కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని చెప్పారు. జగనన్న కాలనీల్లో మెయిన్ రోడ్ల అభివృద్ధికి రూ. 9.40 కోట్లు, పట్టణ శివారు కాలనీల్లో అభివృద్ధి పనులకు రూ. 26 కోట్లు, చేపల చెరువులు కారణంగా తాగునీటి సమస్యలు ఎదుర్కొంటున్న నందివాడ, గుడివాడ రూరల్ ప్రజల తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రతి గ్రామంలోనూ పంప్ హౌస్ నిర్మాణాలకు రూ.160 కోట్లతో టెండర్లు పూర్తి చేశామని తెలిపారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు. రూ.320 కోట్లతో పట్టణ ప్రజల చిరకాల వాంఛ అయిన రైల్వే గేట్‌ల వద్ద ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు చేపట్టామని వివరించారు. ఫ్లై ఓవర్ నిర్మాణానికి భూసేకరణ కోసం రూ.47 కోట్లు చెల్లించామని తెలిపారు. సోమవారం నుంచి పనులు ప్రారంభిస్తామని చెప్పారు. రెండేళ్లలో నిర్మాణం పూర్తవుతుందని స్పష్టం చేశారు. త్వరలో గుడివాడకు రానున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేస్తామన్నారు. వాటర్ స్కీమ్‌కు రూ.200 కోట్లు, టిడ్కో ప్లాట్లకు రూ.600 కోట్లు, జగనన్న కాలనీ నిర్మాణాలకు రూ.450 కోట్లు, బస్టాండ్ ఆధునికీకరణకు రూ.22 కోట్లు, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అభివృద్ధికి రూ.12 కోట్లు నిధులను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్ద మనస్సు చేసుకుని మంజూరు చేశారన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు పాలేటి చంటి, మట్టా జాన్ విక్టర్ తదితరులు పాల్గొన్నారు.

ఉగాదికి టిడ్కో ఇళ్లు ప్రారంభిస్తాం...

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని 16 వేల కుటుంబాలకు సకల వసతులతో ఇళ్లను ఉగాది నాటికి అందిస్తామని కలెక్టర్ రంజిత్‌బాషా తెలిపారు. మల్లాయిపాలెం లే-అవుట్‌లో గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని)తో కలిసి టిడ్కో ఇళ్ల మౌలిక వసతుల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేలాది మంది లబ్ధిదారులతో మినీ గుడివాడగా మారుతుందని చెప్పారు. ఆర్డీఓ పి.పద్మావతి, టిడ్కో డైరెక్టర్‌లు పత్తివాడ రాఘవరావు (చిన్నారి), కె.నాగేశ్వరి, పీడీ చిన్నోడు, హౌసింగ్ డీఈ రామోజీ నాయక్, మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ, తహసీల్దార్ ఆంజనేయులు తదితరులున్నారు.

కిరణ్ మృతదేహం లభ్యం



కిరణ్ మృతదేహం పరిశీలిస్తున్న పోలీసులు

పెనమలూరు: చోడవరం వద్ద కృష్ణానది ఏటిపాయలో గల్లంతైన తాళ్లూరి కిరణ్ (37) మృతదేహాన్ని ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది గాలించి శనివారం బయటకు తీశారు. గురువారం రాత్రి విజయవాడకు సింగ్‌నగర్‌కు చెందిన రెస్టారెంట్ వ్యాపారి రహీంబాషా, అయన మిత్రులు షేక్.ఖలీషా, తాళ్లూరి కిరణ్ కొత్తగా కొన్న కారులో వచ్చి మద్యం తాగారు. అనంతరం కృష్ణానదిలో ఈతకు దిగి గల్లంతయ్యారు. శుక్రవారం ఉదయం మత్స్యకారులు నది వద్దకు రాగా ఒడ్డున కారు కనిపించింది. నదిలో ఖలీషా మృతదేహం కనబడింది. పోలీసులకు సమాచారం ఇవ్వటంతో రంగంలోకి దిగారు. ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది, గజ ఈతగాళ్లు నదిలో గాలించగా రహీంబాషా మృతదేహం కూడా కనిపించటంతో రెండు మృతదేహాలు స్వాధీనం చేసుకున్నారు. శనివారం ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది గాలింపులో కిరణ్ మృతదేహం సైతం దొరికింది. పోస్టుమార్టంకు ఉయ్యూరు తరలించారు.

ముగ్గురూ చిన్ననాటి మిత్రులు...

నదిలో మరణించిన ముగ్గురు చిన్ననాటి మిత్రులేనని పోలీసులు తెలిపారు. వీరు కలిసే ప్రాణాలు వదలటంతో కుటుంబ సభ్యుల్లో విషాదం నెలకొంది. అయితే వీరు గతంలో కూడా నది వద్దకు వచ్చి మద్యం తాగి స్నానాలు చేసేవారని తమ విచారణలో తెలిసిందని పోలీసులు తెలిపారు. కిరణ్, రహీంబాషాకు ఈత వచ్చని కుటుంబ సభ్యులు తెలిపారని ఎస్ఐ రాజేష్ అన్నారు. అయితే మరి ముగ్గురూ నదిలోకి దిగి ఎలా చనిపోయారనేది ప్రశ్నగా ఉంది. ఈత రాని ఖలీషాను కాపాడపోయి ప్రమాదంలో చిక్కుకుని మిగతా ఇద్దరు కూడా చనిపోయారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటన పై పోలీసులు అన్ని కోణాల నుంచి విచారణ చేపట్టారు.

చదువుతోనే ఉన్నత శిఖరాలకు చేరువ

జర్మనీ మాజీ మేయర్ డాక్టర్ రవీంద్ర



విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న డాక్టర్ రవీంద్ర

భవానీపురం(విజయవాడపశ్చిమ): చదువుతో సాధ్యం కానిదేదీ లేదని, ఉన్నత శిఖరాలకు చేరువయ్యే సాధనమని జర్మనీ దేశ మాజీ మేయర్ డాక్టర్ గుజ్జుల రవీంద్ర తెలిపారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలో డాక్టర్ అంబేడ్కర్ యువజన సంఘం నిర్వహణలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విద్య అకాడమీ హైస్కూల్‌ను జర్మనీ దేశ బృందం శనివారం సందర్శించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఇక్కడే పుట్టి పెరిగి జర్మనీ దేశ ప్రజాప్రతినిధిగా పని చేశానంటే అందుకు చదువే కారణమన్నారు. విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించేందుకు పేదరికం, సామాజిక అసమానతలు అడ్డంకులు కాదని తెలిపారు. ఏకాగ్రతతో తమ లక్ష్యాన్ని చేరుకునేందుకు కృషి చేయాలని సూచించారు. అందుకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. పాఠశాల అభివృద్ధి కోసం రూ.3 లక్షలు విరాళంగా అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆయన సతీమణి, డెప్యూటీ మేయర్ (జర్మనీ అట్లాండ్స్‌బర్గ్) గాబ్రియేల్, అండ్రియాస్-నీలి దంపతులు, టీవీఎస్ ఆంజనేయరాజు, బి. జమిందార్, సాంబశివరాజు, పాఠశాల కరస్పాండెంట్ ఆర్. సత్యనారాయణ, సంఘం వైస్ ప్రెసిడెంట్ ఆర్ గోపాలం, సెక్రటరీ ఎం. నరసింహారావు, కోశాధికారి డి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తప్పుల తడకగా కృష్ణా వర్సిటీ బీకాం ప్రశ్నపత్రం

ఆందోళనలో విద్యార్థులు

అవనిగడ్డ: కృష్ణా యూనివర్సిటీ పరిధిలో శనివారం నిర్వహించిన సెకండ్ బీకాం థర్డ్ సెమ్ అడ్వాన్స్‌డ్ అకౌంటింగ్ పేపర్ తప్పుల తడకగా ఇచ్చారు. పది మార్కులు ప్రశ్నలు రెండు, ఐదు మార్కుల ప్రశ్నలు నాలుగు తప్పులు ఇవ్వడంతో విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఇంగ్లీష్‌లో ఇచ్చినది తెలుగులోనూ ఇంగ్లీష్‌ని యథాతథంగా తెలుగులో అనవదించి ఇచ్చారు. కొన్నింటిని ఇంగ్లీష్ వెర్షన్‌తో సంబంధం లేకుండా ఇవ్వడంతో విద్యార్థులు అయోమయానికి గురయ్యారు. ఈ తప్పుల తడక వల్ల తాము తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి సంవత్సరం థర్డ్ సెమ్‌లో బీకాం జనరల్, కంప్యూటర్ సబ్జెక్టులో తప్పులుగానే ఇస్తున్నారని సీనియర్ విద్యార్థులు అంటున్నారు. ఇంగ్లీష్ వెర్షన్‌ని గూగుల్ లెన్స్‌లో ట్రాన్స్‌లేట్ చేయడం వల్ల ఈ తప్పులు వచ్చాయని కొంతమంది చెబుతున్నారు. ప్రశ్నపత్రాన్ని ప్రూఫ్ రీడింగ్ చేయాల్సి ఉంటుందని, అది జరగకపోవడంతోనే ఇన్ని తప్పులు దొర్లి ఉంటాయని అనుమానం వ్యక్తం చేశారు. ఇంటర్, టెన్త్ ప్రశ్నా పత్రాల్లో తప్పులు దొర్లితే రాష్ట్ర స్థాయిలో నిర్ణయాలు తీసుకుని మార్కులు కలుపుతారని, యూనివర్సిటీలో అయితే అలా చేయరని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల తాము తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని వాపోయారు. గతంలో అవుటాఫ్ సిలబస్‌కు సంబంధించి 60 మార్కులకు ఇస్తే ఒక్క మార్కు కూడా కలుపక పోవడం వల్ల చాలా మంది ఫెయిల్ అయిన విషయాన్ని గుర్తు చేశారు.

దేవాలయ భూముల రీ-సర్వే సక్రమంగా నిర్వహించాలి

మచిలీపట్నంటౌన్: కృష్ణా జిల్లాలో దేవదాయ, ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆలయాల భూముల రీ-సర్వే సక్రమంగా జరిగేలా చూడాలని ఆ శాఖ డీసీ ఎం.విజయరాజు, ఆర్‌జేసీ సురేష్‌బాబు సూచించారు. జిల్లా దేవదాయ శాఖ అధికారి గెల్లి హరిగోపీనాథ్‌బాబు శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. భూముల విస్తీర్ణం సక్రమంగా పొందుపర్చాలని సూచించారు. భూముల రీ-సర్వేకు అన్ని దేవాలయాల ఈఓలు సిద్ధంగా ఉన్నారని, ఇప్పటికే రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చామని చెప్పారు. పలు ప్రాంతాల్లో డ్రోన్ ద్వారా సర్వేలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

EDUCATION

■ శ్రీనివాస టిప్స్ ఎడ్యుకేషన్ 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్సిటీ ద్వారా BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc. ✆ 99493 08940

■ **Rising Stars Tuition Point.** 1st Class to Inter (State, CBSE, ICSE, IIT, JEE, Maths, Vedic Maths. Kanuru, Tulasi Nagar, VJA. ✆ 73384 31836

HOME TUITIONS

■ ప్రత్యూష (ఆన్‌లైన్ & హోమ్) ట్యూషన్స్: LKG to PG, NEET, IIT, EAMCET, B.Tech, CA-CPT, BITSAT ఆల్ ట్యూటర్స్ కావాలన్నా సంప్ర।। VJA ✆ 92900 05677, 74165 35749

REAL ESTATE

■ **CRDA LPNo 23/2022** గేటెడ్ కమ్యూనిటీ రామవరప్పాడు దగ్గరలో 150 గ।।ల్లో ఇల్లు 40 లక్షలు, గజం 13,500/- లోన్ సౌకర్యం కలదు. ✆ 92460 30956, 92 906 68 557

■ అర ఎకరం రూ.9,99,999/- మాత్రమే 200 ఎర్రచందనం మొక్కలు + 12 సంవత్సరాల ఫ్రీ మైంటెనెన్స్ + 100% సెక్యూరిటీ + డ్రిప్ ఇరిగేషన్ + పట్టాదారు పాసుబుక్ మరియు స్పాట్ రిజిస్ట్రేషన్ ఉగాది వరకు మాత్రమే. దర్శి, ప్రకాశం జిల్లా ✆ 9396211097

■ **Gated Community CRDA** Layout Krishna & Guntur District - 21 Housing Projects. Contact: ✆ 89776 35689.

FOR SALE

■ **Running Function Hall, 8 Acres.** Facing Vijayawada, Badrachalam Tollway, Near Tiruvuru ✆ 79892 22208, 98851 25422

■ **1240 sft, 2 BHK Furnished flat** beside Main Rd, Gosala Centre, VJA for sale. WhatsApp Owner @ 9989694246 (10am-11pm)

FLAT FOR SALE

■ సింగ్‌నగర్, ఆంధ్రప్రభ కాలనీ, మారుతీ కార్ల షోరూం వెనుక, షిర్డీ సాయి హైట్స్‌లో గృహప్రవేశానికి సిద్ధంగా ఫుల్లీ ఫర్నిష్ 3 BHK ఫ్లాట్స్ (1430 చ.అ) లోన్ సౌకర్యంతో అమ్మకం. ✆ 98492 42413

■ సత్యనారాయణపురం బాబూరావు మేడ దగ్గర ఫ్లోర్‌కి 1 చొప్పున 3 BHK ఫ్లాట్స్, నందమూరి నగర్ రుక్మిణి ఎన్‌క్లేవ్‌లో 2 BHK, మారుతీనగర్‌లో 4 BHK, రామకృష్ణా పురంలో 2 BHK ఫ్లాట్స్ అమ్మకం. పైపులరోడ్డు 1st ఫ్లోర్‌లో షాపులు అమ్మకం. ✆ 94403 20398, 93934 24991, 92945 61111, 97007 78672

■ 2 BHK ఫ్లాట్ అమ్మకం, విజయవాడ మేటర్ స్టెల్లా కాలేజ్ ఎదురుగా వున్న మెట్రో పాలిటన్ హోటల్ ప్రక్కన, 5వ నెం. రోడ్డు నందు సంయుక్త రాజీయ అపార్ట్‌మెంట్ నందు S-3, 2nd ఫ్లోర్, 785 Sft అన్ని సౌకర్యంతో కలదు. 9160366336

■ **3 BHK, 1400 sft** కబోర్డ్స్‌తో అతి తక్కువ ధరకు గృహప్రవేశానికి సిద్ధంగా అమ్మకానికి కలవు. OPP:KCP సిద్ధార్థ స్కూలు కానూరు సంప్ర।। 6301130488

■ **2 BHK Apartments for Sale in** Eedupugallu with 2 Lifts Near to Airport. Cost : 15 Lakhs. Ph : 96426 61177

■ తాడేపల్లి NH-16 హైవేకి దగ్గరలో 36 లక్షలకే 2 BHK ఫ్లాట్స్ అమ్మకానికి కలవు. 100% వాస్తు & లోన్ సౌకర్యం కలదు. సంప్ర ✆ 96401 78386, 94401 78386

■ **3BHK Flat for Sale @ Sri Sai** Sannidhi Near Kaza Toll Gate Mangalagiri Opp to Nagarjuna University. Ph: 9491062255.

■ విజయవాడలో మధురానగర్ పసుపుతోట 4వ లైన్‌లో Gnana Residency నందు గ్రౌండ్ ఫ్లోర్ పడమర రోడ్ ఫేసింగ్ GF-1 డబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్ అమ్మకము కలదు. Ph: 9581991789

HOUSE FOR SALE

■ కానూరు KCP కాలనీ సాయిబాబా గుడి దగ్గర తూర్పు ఫేస్, ఫ్లోర్‌కి 2 ఫ్లాట్స్ 2000 Sft 3 BHK గృహప్రవేశానికి సిద్ధంగా కలవు. ✆ 94934 87416

■ మచిలీపట్నం, కత్తిపూడి ఒంగోలు హైవేకి ఆనుకొని 20ఎ,DTCP లేఅవుట్ ఓపెన్ ఫ్లాట్స్ గజం 10000 రూ. ఇండిపెండెంట్ హౌసెస్ 165 గజాలు 36 లక్షలు మాత్రమే. లోన్ వస్తుంది ✆ 94909 24647

■ నున్న, కంకిపాడు టౌన్‌లో, ఇళ్ళమధ్య CRDA అప్రూవ్డ్, MEGA గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో ఇండిపెండెంట్ హౌస్‌లు & Villa ఫ్లాట్స్ అమ్మకం ✆ 80962 27889

■ **VJA :** సితార జంక్షన్ రోడ్డు, విద్యాధరపురం బస్‌డిపో ముందు ఉత్తరము రోడ్డు ఫేస్‌తో 125 చ।।గజాలలో ఉన్న ఇల్లు అమ్మబడును. సంప్రదించండి ✆ 93935 63347, 63043 93850

LAND FOR SALE

■ 5 ఎకరాల మాగాణి పొలం, మామిడితోట 2.8 ఎకరాలు రామవరప్పాడు రింగుకు 9 కి.మీ. దూరంలో గజం 7500/- & గన్నవరంలో ఇండిపెండెంట్ హౌస్ అమ్మకం. ✆ 78933 89194

■ విశాఖలో పరవాడ దీపాంజలి నగర్ ఎదురుగా VUDA వెంచర్స్ అనుకొని 17 ఎకరాలు భూమి అమ్మకం. నో బ్రోకర్స్. సంప్ర : 96761 96983

■ ఆగిరిపల్లి దగ్గరలో శోభనాపురం గ్రామములో 15 సెంట్లు బోరున్న వ్యవసాయ భూమి మామిడి మొక్కలతో అమ్మబడును. 1 సెంటు లక్ష రూపాయలు మాత్రమే. సంప్ర. సత్యశ్రీహరి ✆ 73309 34679

PLOT FOR SALE

■ VJA, ముస్తాబాదలో గేటెడ్ కమ్యూనిటీ నందు ఓపెన్ ప్లాట్లు, విల్లాస్, ఇండిపెండెంట్ హౌస్ (40 లక్షలకే) క్లబ్ హౌస్, స్విమ్మింగ్ పూల్, ఓపెన్ ఎయిర్ థియేటర్, 70% లోన్. ✆ 9985940379

■ గోసాల 540 గ. కంకిపాడు 308, ఈడుపుగల్లు 200, 300, పటమట 450, మహానాడురోడ్డు 980, గొల్లపూడి 200, 300, కానూరు 200, 850, పోరంకి 300, 1000 గజాలు సేల్‌కు. ✆ 93928 18189

■ రామలింగేశ్వరనగర్ (యనమలకుదురు), సాయిబాబా గుడి వెనుక, ముప్పవరపుల్యక్ష్మీపతిరోడ్ నందు, 206 చదరపు గజముల తూర్పుఫేస్ స్థలము అమ్మకము. (నోబ్రోకర్స్). 9440766825

■ కానూరు పోరంకి ఏరియాలలో 112, 130, 150 చ।।గ।।లలో G+1, G+2 బిల్డింగ్ గృహ ప్రవేశానికి సిద్ధంగా నున్నవి. సంప్ర।। 82472 68384

■ విశాఖలో పరవాడ ఉడా అప్రూవ్డ్ లే అవుట్‌లో 40ft BT రోడ్లు, డ్రైనేజ్, పార్క్ & విద్యుత్ సౌకర్యాలతో 267, 200, 167 చ।।గ।। ప్లాట్లు రిజిస్ట్రేషన్‌తో చ।।గ।। రూ. 6300/- లకే అమ్మకం. నో బ్రోకర్స్. సంప్ర : 96761 96983

■ పెదపులిపాక NTR నగర్‌లో 12 1/2 సెంట్లుతో 5 సెంట్లు ఉలిత, మరియు తూర్పు, పడమర 4 సెంట్లు విడిగా, మొత్తంగా అమ్మకం. ✆ 8523899999/ 9966059999

■ **352 Sq. Yds, North-East Corner** Residential Plot at Sairam Enclave, Beside Dr. Pinnamaneni Siddhartha Institute of Medical Sciences, Gannavaram is for SALE. 7207705666

■ నున్న, ముస్తాబాద ఏరియాల్లో ఓపెన్ ప్లాట్లు 40అ. రోడ్లతో సెంటు 3,50,000/- మాత్రమే. న్యూ బైపాస్‌కు అతి దగ్గరలో స్పాట్ రిజిస్ట్రేషన్. సంప్ర: ✆ 80746 99233

■ అద్దంకి-ముండ్లమూరు రెసిడెన్షియల్ జోన్ కాండిల్ ప్లాంటేషన్, 22 సెంట్లు 8.8L ప్యాల్యుఅడిషన్ రేటు 12సం।। తరువాత రూ.1,05,60,000 /- ఐది ల్యాండ్ రేటు. సంప్ర।। 8341183101

■ చ।।గ।। 3,600లకే విజయవాడకు 25 కి.మీ. వెల్లటూరులో 40, 33 అ।। రోడ్లతో 100, 150, 200 చ.గజాలు ప్లాట్లు ఎర్రచందనం మొక్కలతో అమ్మకం. స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 81435 99969

■ గ్రేటర్ విజయవాడ, బందరు రోడ్డుకి దగ్గరలో ఆకునూరు నందు తక్షణమే గృహనిర్మాణానికి అనువైన ప్లాట్లు గజం కేవలం 5,499/- మాత్రమే. సంప్ర: ✆ 91771 63333, 93900 42566

■ **VJA** బెంజిసర్కిల్‌కి 5 కిమీ గన్నవరం, బందరు రోడ్డు,కంచికచర్ల దగ్గర శ్రీగంధం మొక్కలతో ఇళ్ళ ప్లాట్స్ చ।।గ।। 1,900/- నుండి 11,000/- సంప్ర ✆ 93906 65999.

■ విజయవాడ, బెంజిసర్కిల్‌కి 10 కి.మీ.ల్లో బందరు రోడ్డు ఫేస్‌తో గేటెడ్ కమ్యూనిటీలో ప్లాట్లు, హౌసెస్ & విల్లాస్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 94404 83810, 97054 33765.

■ విజయవాడ, బందరు రోడ్డుకు సమీపంలో ఈస్ట్ బైపాస్ హైవే దగ్గరలో CRDA అప్రూవ్డ్ లేఅవుట్‌లో 170గజాలు కేవలం 21లక్షలు మాత్రమే. 9849575888, 8877888889

■ మాచవరం, తుంగలతోట, మచిలీపట్నం మున్సిపాలిటీ క్రింద వున్న ఖాళీ స్థలం మునిసిపల్ వార్డ్ నం. 16, డోర్ నం. 16/394 నం. 311/3 అమ్మకానికి కలదు. ప్రహరీగోడ, బోర్‌వెల్ కలవు. వివరాలకు సంప్రదించాల్సిన ఫోన్ : 9880420302

■ విజయవాడ అయ్యప్ప నగర్, ట్రెజరీ ఎంప్లాయిస్ కాలనీలో 11x78 కొలతలు గల ఖాళీ స్థలము అమ్మబడును. వివరములకు సంప్ర : 98499 98285, 96763 89984.

COMMERCIAL FOR SALE

■ విజయవాడలోని మ్యూజియం రోడ్‌లో 236 చ।।గజాల ఆస్తి తక్షణ అమ్మకానికి కలదు. గోడౌన్లు, ఆఫీసులకు మాత్రమే అనుకూలం సంప్రదించండి. డా।। లక్ష్మీ Ph: 7386597870 మరియు అవినాష్ Ph: 9000012612

TO-LET

■ ప్రసాదంపాడు, సెయింట్‌ఆన్స్ స్కూలు రోడ్‌లో 2బెడ్‌రూమ్ ఫ్లాట్, థర్డ్ ఫ్లోర్‌లో అద్దెకు కలదు (ఉద్యోగస్థులకు ప్రాధాన్యత) కబోర్డ్స్, లిఫ్ట్, కార్ పార్కింగ్ సౌ।। ✆ 98490 42196, 94911 33934

■ రైల్వేస్టేషన్ సమీపంలో నూతనంగా నిర్మించిన G+2 5000 చ।।అ।।ల బిల్డింగ్ పార్కింగ్, లిఫ్ట్ సౌకర్యంతో అద్దెకు కలదు. సంప్ర : ✆ 93473 55347

■ **Benz Circle Near Trendset Mall (or)** Nalanda School Spacious 3 BHK ON 1st Floor In Independent House For Rent Residence Office. 9441650048

■ **VJA,** గుణదల, ఆదర్శ కాలని, కార్మెల్‌నగర్, గ్రామ సచివాలయం రోడ్, డోర్ నెం. 49-4-12/ఎ నందు 2 BHK ఇల్లు అద్దెకు. హిందూ, శాఖాహారులకు మాత్రమే. ✆ 98858 09768

■ గాంధీనగర్ ఐనాక్స్ దగ్గర 650 చ.అ.ల ఫ్లాట్ అద్దెకు ఇవ్వబడును. 1st floor, 2BHK with New Modular Kitchen, అద్దె చ.అడుగుకి రూ.22. Ph: 9441081267, 9849418128

■ గాంధీనగర్ గోడౌన్: గాంధీనగర్ ఐనాక్స్ మరియు డిమార్ట్‌ల మధ్యలో 1240 చ.అ.ల గోడౌన్ అద్దెకు ఇవ్వబడును. అద్దె చ.అడుగుకి రూ.24. సగము సగముగా (620 చ.అ.) కూడ విడదీసి ఇవ్వగలము. Ph: 9441081267, 9849418128

TO-LET COMMERCIAL

■ **1100 S.ft. Ground Floor, East** Facing for showrooms, Offices, Gogowns etc., Opp. PVP outgate, Mogalrajpuram, VJA ✆ 92480 44455 / 56

■ BRTS, రోడ్ ఫేసింగ్ కమర్షియల్ బిల్డింగ్ అద్దెకు కలదు. G+3 బిల్డింగ్ 4800 sft (ఒక్కొక్క ఫ్లోర్ 1600 sft) లిఫ్ట్ కార్ పార్కింగ్ జనరేటర్ సౌకర్యంతో. సంప్ర।। 89041 41888, 97039 99666

■ మొగల్‌రాజపురం, జమ్మిచెట్టు సెంటర్, AB టవర్స్ 1st ఫ్లోర్ (F-2), ఆఫీసులకు, గెస్ట్ హౌస్‌లకు, ఆఫీస్ కం రెసిడెన్స్‌లకు, రెసిడెన్స్‌లకు కారు పార్కింగ్‌తో అద్దెకు ✆ 94403 15409

SERVICES

BUSINESS OFFER

■ ప్రముఖ MNC కంపెనీలో పెట్టుబడి లేని బిజినెస్‌లో చేరి అధిక ఆదాయాన్ని సంపాదించుకొనే గొప్ప అవకాశం. పటమట, విజయవాడ. సంప్ర : ✆ 89191 00063

■ పర్మినెంట్ బిజినెస్ పర్సనెన్స్ పెట్టుబడిలోనే లైఫ్ టైమ్ మాస్టర్ ఫ్రాంచైజ్ లీడింగ్ మల్టీ బిజినెస్ లైఫ్ సపోర్టు+ట్రైనింగ్+మంచి భవిష్యత్తు + ఆదాయం +15 సం।।ల అనుభవం. ఫోన్ : 9908743603

■ స్త్రీ/పు, చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు /ఇంటివద్దే బిజినెస్ పాయింట్/ కుటీర పరిశ్రమల ద్వారా ప్రతినెల ఫిక్స్‌డ్ జీతం+ ప్రాఫిట్ షేరింగ్ పొందండి! Ph: 8125560879/ 7013544075

■ **Invest small amount in trading** company and get daily returns : 8317689472

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999

FOR SALE

■ విజయవాడ, దుర్గాపురంలో రెడీమేడ్ షాపు ఫాంట్ 199/-, షర్ట్ : 199/-, ఫర్నీచర్, కంప్యూటర్ ప్రింటర్‌తో సహా అమ్మబడును ✆ 89199 51171

ASTROLOGY

■ శ్రీ సాయి త్రిశక్తి జ్యోతిష్యాలయం, ప్రశ్న-వాక్కు, పిల్లలు, పెద్దలు తప్పిపోయినా, వస్తువు పోయినా, ప్రతి సమస్యకు పరిష్కారం & తక్కువ ఖర్చుతో సాముహిక హోమాల కొరకు ✆ 88971 83599

కౌన్సిలింగ్

■ అన్ని కులములకు KR మ్యారేజ్ బ్యూరో & ఫ్యామిలీ మరియు ప్రీ మ్యారేజ్ కౌన్సింగ్ సెంటర్, సంప్రదించండి : ✆ 9110 700 589

HEALTH CARE

■ డా।। D.K.V. ప్రసాద్, MS, M.Ch, జీర్ణకోశ క్యాన్సర్ సర్జరీ, లాపరోస్కోపిక్ సర్జరీ, ఎండోస్కోపి, కోలనోస్కోపి & అన్ని రకాల జీర్ణకోశ వ్యాధుల నిపుణులు. ✆ 9248446690, 9182939446

PEST CONTROL

■ మహిమ పెస్ట్ కంట్రోల్: వాసనలేని, మరకలుపడని కెమికల్స్‌తో 5 సం।। గ్యారంటీతో చెదలు నివారించు సంస్థ. ✆ 9494 960 415, 9494 960 674

T.V. REPAIRS / SERVICES

■ **LCD, LED, T.V. Repairs:** * Sony * LG * Samsung * MI * VU T.V.లు రిపేర్ చేయబడును. * Door Step, * 1 day delivery, Toll free no. ✆ 96662 49249

WANTED

■ VJA, గాంధీనగర్ మెడికల్‌షాపులో పనిచేయుటకు అనుభవం గల యువతీ యువకులు కావలెను. మెడ్‌ప్లస్, అపోలోలో చేసినవారికి మొదటి ప్రాధాన్యత. ✆ 7386269935, 9959489959

■ విజయవాడ, 1 టౌన్, కోమల విలాస్ సెంటర్‌లో సిమెంటు షాపు నందు Tally నాలెడ్జి గల అకౌంటెంట్ & మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 92464 75133

■ స్టాఫ్ నర్స్ కావలెను. విజయవాడ, మొగల్‌రాజపురంలో ప్రముఖ హాస్పిటల్ నందు పనిచేయుటకు GNM స్టాఫ్ నర్సు కావలెను. ✆ 9603333933, 9032670666

■ **Wanted Receptionist (Male Only)** and Bell Boy. Contct: వెన్నెల రెసిడెన్సీ, Opp: జయరామ్ థియేటర్ లైన్, గాంధీనగర్, విజయవాడ. ✆ 9070369369, 7277369369

■ ప్రముఖ హాస్పిటల్‌లో పనిచేయుటకు ఫార్మసిస్ట్, ఫార్మసీ ఇన్‌చార్జ్, PRO's మార్కెటింగ్ మేనేజర్స్ కావలెను. సంప్రదించండి ✆ 96429 22590

■ నూతనంగా ప్రారంభించబడుచున్న ఫ్యామిలీ రెస్టారెంట్, విజయవాడ నందు పనిచేయుటకు అనుభవం గల మాస్టర్స్, హెల్పర్స్, సర్వీస్ స్టాఫ్ కావలెను. సంప్ర : ✆ 96767 61961, 80196 09672

■ ప్రముఖసంస్థలో పనికి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. ప్రదేశం : యనమలకుదురు, తాడిగడప డొంకరోడ్లలో,పోరంకి,అయోధ్యనగర్‌లో 12 గం. డ్యూటీ, జీతం + ఇన్సెంటివ్స్. ✆ 94925 68685

■ విజయవాడ, నక్కలరోడ్‌లోని దంతవైద్యశాలలో పనిచేయుట కొరకు అసిస్టెంట్లు కావలెను. సంప్రదించండి : ✆ 98496 79454

■ **Wanted Teachers for 1st to 10th** Classes for All subjects. Jai Kisan English Medium School, Vijayawada-1 ✆ 93928 93299, 92900 09111

■ ప్రముఖ CA విద్యాసంస్థలకు విద్యారంగంలో అనుభవం గల క్లాస్ ఇన్‌ఛార్జ్ (M) కావలెను. అర్హత : ఇంటర్. MG రోడ్, VJA ✆ 99499 30394

■ **Exxeella education Group Hiring** Tele Counselor / marketing / BDM Qualification : Graduation walkin Drive on 6th March 2023, 2nd Floor, Exxeella, beside Makers of Milkshake, Tikkle rd, VJA, AP. ; 9038234234

■ విజయవాడలోగల హాస్పిటల్ కొరకు D.ortho, or ms.ortho and కంప్యూటర్ బేసిక్ నాలెడ్జి ఉన్న ఆపరేటర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 7901299199

■ ప్రముఖ కో-ఆపరేటివ్‌లో గ్రూపు రుణాలు ఇచ్చుటకు క్రెడిట్ ఆఫీసర్స్ మరియు బ్రాంచ్ మేనేజర్స్ కావలెను. Location: విజయవాడ. శాలరీ నెగోషియబుల్. ✆ 93984 67332

■ ప్రముఖ బ్యాంక్‌లోన్స్ సేల్స్‌ఆఫీసర్‌గా వర్క్ చేయుటకు Executives కావలెను. Fresh / Experience, Minimum Qualification Inter. 2 Wheeler Must. Salary + Incentives ✆ 93 93 55 55 98

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీకి ఫీల్డ్ ఆఫీసర్స్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ✆ 90599 28829

■ రియల్ ఎస్టేట్ సంస్థలో ప్లాట్లు (వణుకూరు) ఫామ్ ల్యాండ్స్ (మైలవరం, మల్లవల్లి ఇండస్ట్రియల్ ఏరియా) నందు మార్కెటింగ్ చేయుటకు అనుభవం కలిగిన టీమ్ లీడర్స్ కావలెను ✆ 95535 82789

■ VJA గవర్నర్‌పేట, నవరంగ్ థియేటర్ వద్ద శ్రీ సారథి ఆటోమొబైల్ సాపు నందు పనిచేయుటకు బైక్ వైరింగ్ మెకానిక్స్ & హెల్పర్స్ కావలెను ✆ 95507 91946

■ **Wanted Service Technicians,** Office Executives, Office boy for Ashok Leyland Service Dealer Contact: 8499017199, 9346004721

■ **Wanted: Home Automation Technician** / Engr. Btech / Polytechnic / ITI / Diploma / BSc (EEE,EIE,ECE,Comp). Salary based on Experience. Loc: Vijayawada ✆ 9618253599

■ ఎలక్ట్రీషియన్స్ మరియు హెల్పర్స్ కావలెను. వయస్సు: 18-30 సం।।లోపు, హౌస్ వైరింగ్‌లో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. సంప్ర: ✆ 83329 45498

■ IOCL పెట్రోల్ బంక్ నందు 8 గం।।/12 గం।। పనిచేయుటకు సేల్స్ పర్సన్స్ కావలెను. హైటెక్ సర్వీసు స్టేషన్, MG Road, G.Pet, VJA-2 ✆ 94412 49912, 92463 75420

■ **MS Office, DTP, Photoshop, Tally** సబ్జెక్టులు బోధించుటకు కంప్యూటర్ ఫ్యాకల్టీ కావలెను. విజన్ కంప్యూటర్స్, ఉయ్యూరు. ✆ 98853 48743

■ బ్యాంకింగ్, పోస్టల్, మ్యూచువల్ ఫండ్స్, ఇన్సూరెన్స్ మరియు చిట్‌ఫండ్ రంగాలలో అనుభవజ్ఞులైన ఏజెంట్స్‌కి శుభవార్త. మీరు ఐచ్ఛికమైన నెలసరి ఆదాయాన్ని కోరుకుంటున్నారా? అయితే వెంటనే మా కొత్త ఆలోచనలో భాగస్వాములు కండి. వివరాలకు సంప్రదించగలరు. ✆ 93984 67332

■ రిలయన్స్ వేర్‌హౌస్‌లో కంకిపాడు నందు పని చేయుటకు కీ అకౌంట్ మేనేజర్ Q: Any డిగ్రీ ఆపైన Exp, సూపర్‌వైజర్స్ & DEO's కావలెను. Q: ఇంటర్ ఆపైన. email: hr@tssupplychain.com

■ ప్రముఖ ఫైబర్ కేబుల్ సంస్థ విజయవాడ మరియు గుంటూరు నందు ఫీల్డ్ వర్క్ చేయుటకు వర్కర్స్ కావలెను. నో క్వాలిఫికేషన్. శాలరీ: 10-15వేలు. 6300950872, 9115456456

■ విజయవాడ, రామవరప్పాడులో ప్రముఖ స్టార్ హోటల్‌కి అనుభవం, చదువు అర్హత గల సెక్యూరిటీ గార్డులు అర్జంటుగా కావలెను. మంచి జీతం + PF, ESI, సౌకర్యం. ✆ 94412 39336

■ విజయవాడలోని ప్రముఖ కంపెనీ ఆఫీస్ నందు యువతీ యువకులు కావలెను. Q: ఇంటర్, డిగ్రీ & B.Tech. Sal: 8,000/- to 10,000/-, Age: 18-28, ఇంటర్వ్యూ 4,5,6 మార్చి 11am-3pm ✆ 94947 70905

■ ఇంటిపని చేయుటకు ఆడమనిషి కావలెను. గుంటూరులో శాఖాహారులు ఇంట్లోనే ఉండి ఇంటి పనిచేయుటకు ఏ బాదరబందీలేని ఒంటరి మహిళ కావలెను. తెలుగు చదవటం, వ్రాయటం వచ్చి ఉండవలెను. ఉచితంగా వసతి, భోజన సౌకర్యం కల్పించబడును. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. వివరములకై సంప్రదించవలసిన ఫోన్ నెం: 9010299252

■ సెక్యూరిటీ గార్డులు (మగ) కావలెను. 8 గం. డ్యూటీ, జీతం: 10వేలు 12గం. డ్యూటీ, జీతం: 15వేలు విజయవాడలో మాత్రమే. సెక్యూరిటీ ఫీల్డ్ ఆఫీసర్స్ కావలెను. ✆ 88393 88373.

■ బెంజిసర్కిల్ దగ్గర సూపర్‌బజార్‌కు సేల్స్ కమ్ డెలివరీ బాయ్స్ / సేల్స్ గర్ల్స్ కావలెను. బెంజిసర్కిల్ చుట్టుప్రక్కల గల వార్కి ప్రాధాన్యత. ✆ 90320 89998.

■ వృద్ధులను,పేషెంట్లను వారింటివద్దనే ఉండి వారి అన్ని పనులు చూసుకొనుటకు నర్సులు, RMPలు, కాంపౌండర్లు VJAలో ప్రముఖ హోంకేర్ ఆఫీస్‌కి కావలెను. జీ: 15-20K, వసతి+భో।। ✆ 90100 35559, 82478 73428

■ విజయవాడ గుంటూరులోని శ్రీమంతుల ఇండ్లలో పేషంట్స్‌ను చూసుకొనుటకు ఆడ, మగ స్టాఫ్ కావలెను. జీ: 15,000/- 25,000/- ఫ్రీ ఫుడ్ + రూమ్. సం।। 9666442002, 7337313353

■ యువతీ యువకులు, గృహిణులకు గొప్ప అవకాశం! మీ ఇంటి వద్దనే పనిచేస్తూ నెలకి రూ. 15000/-లు ఆపైన సంపాదన 100% ఫ్రీ సర్వీస్ వివరాలకు మీ అడ్రస్ వాట్సప్ చేయండి. 90595 08588

■ **Wanted Qualified, Experienced Full** Time Teachers for Classes KG to 2nd Mother Teachers, 3rd to 10th All Subject Teachers & Office Staff for CBSE School, Near by Mangalagiri. 8367685698/ 98645-275245, office1.vvnutk@gmail.com

■ ప్రముఖ సెక్యూరిటీసంస్థ యందు గంగూరు, పటమట పరిసర ప్రాంతాల్లో పనిచేయుటకు డెలివరి బాయ్స్, ప్యాకింగ్ బాయ్స్, సె.గార్డ్స్, హెల్పర్స్ కావలెను. శా: 8h-8k, 12h-11k. 9963089537, 7313787021

■ లేడి టెలికాలర్స్(జీతం 10-15వేల వరకు & బుక్ వర్క్ నందు అనుభవం గల DTP ఆపరేటర్ (జీతం: 25000/-) కావలెను. 6304163553

■ విజయవాడ ఫిల్మ్ కాలని నందు పని చేయుటకు అనుభవం కలిగిన డ్రైవర్ కావలెను. ✆ 9391447471

■ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధుల మ,పేషెంట్లను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను, ఫ్రీ వసతి+భోజనం. జీతం: 18k ఏజెంట్ కమీషన్ 3k, ఫోన్:9640258899, 9640468899

■ VIP's ఇంట్లో పేషెంట్ని చూసుకోడానికి స్త్రీలు/పురుషులు అర్జెంటుగా కావలెను. ఆయా, వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు, RMP Dr., Q: 5th - Degree, 10-30 వేల జీతం. భో+రూం ఫ్రీ. Hyd. ఫోన్: 7995984445

■ **Wanted Telecaller & Executive** with Collection Experience. Contact : 91216 15136

■ శ్రీనిర్వాణ మష్రూమ్స్ ఫార్మ్ ప్రై.లి., మల్లుకుంట దగ్గర జంగారెడ్డిగూడెం నందు పనిచేయుటకు Welder, Fitter, Electrician కావలెను. సంప్ర।।91776 50790, 79896 36162

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.